25వ రోజు

కుటుంబంలో జీవించే విశ్వాసం

ద్వితీయోపదేశకాండము 6:4-9

కంఠస్థ వాక్యం - ద్వితీయోపదేశకాండము 6:5-7

"నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను."

ఈ రోజు సత్యం: విశ్వాసం దానంతట అదే ఒక తరం నుండి మరో తరానికి వెళ్లదు. దేవుణ్ణి నిజంగా ప్రేమిస్తూ, ఆ ప్రేమను, విశ్వాసమును మన జీవితంలో చూపించినప్పుడు అది తరువాతి తరానికి చేరుతుంది.

1. ప్రేమ - ముందుగా మీ హృదయం దేవునికి చెందాలి

⇒ "నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను." - ద్వితీయోపదేశకాండము 6:5

⇒ మోషే "మీ పిల్లలకు బోధించండి" అని చెప్పకముందే, "ముందుగా మీరు దేవుణ్ణి ప్రేమించండి" అని చెప్పాడు.

⇒ దేవునితో నా వ్యక్తిగత సంబంధం సజీవంగా ఉందా? లేక అది కేవలం అలవాటుగా మారిపోయిందా?

⇒ దేవుడు నాకు నిజంగా నాకు చాలా ప్రాముఖ్యమని నా కుటుంబ సభ్యులు నా జీవితంలో ఏమి చూసి తెలుసుకుంటున్నారు?

⇒ విశ్వాసం గురించి నేను చెప్పేది, నేను జీవించేది - ఏదైనా విషయంలో ఒకదానితో ఒకటి సరిపోకుండా ఉన్నాయా?

⇒ దేవునితో నా నడకలో ఇప్పుడు ఏ విషయంలో నూతనత్వం అవసరం? (ప్రార్థనలోనా? దేవుని వాక్యంలోనా? ఆరాధనలోనా? విశ్వాసంలోనా? విధేయతలోనా? క్షమించడంలోనా? నిజాయితీలోనా?)

⇒ **నా ప్రార్థన:** "ప్రభువా, నీ మీద నా ప్రేమను నూతనపరచు. ఇతరులకు విశ్వాసం గురించి బోధించే ముందు, నా జీవితంలో అది నిజంగా జీవించే విశ్వాసంగా ఉండనివ్వు."

2. క్రియలలో చూపించండి - మీ సాధారణ కుటుంబ జీవితంలో విశ్వాసాన్ని కనిపించేలా జీవించండి

⇒ "నీవు నీ ఇంట కూర్చుండునప్పుడును, మార్గమున నడుచునప్పుడును, పండుకొనునప్పుడును, లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను." - ద్వితీయోపదేశకాండము 6:7

⇒ విశ్వాసం కేవలం సంఘంలో మాత్రమే కాదు; మన జీవితం అంతటిలో భాగమై ఉండాలి.

⇒ నిజ జీవిత పరిస్థితులకు నేను స్పందించే విధానాన్ని చూసి, నా కుటుంబ సభ్యులు దేవుని గురించి ఏమి నేర్చుకుంటున్నారు?

⇒ సమస్యలు వచ్చినప్పుడు వారు నాలో సాధారణంగా ఏమి చూస్తారు? (భయమా? ప్రార్థనా? కోపమా? దేవునిపై నమ్మకమా? ఫిర్యాదులా? కృతజ్ఞతా? సహనమా?)

⇒ మా ఇంట్లో ఏ సమయాన్ని ఒక ఆత్మీయ అవకాశంగా మార్చుకోవచ్చు? (భోజన సమయమా? ప్రయాణమా? నిద్రకు ముందు సమయమా? ఉదయమా? పాఠశాలకు లేదా పనికి వెళ్లే ముందా? కుటుంబ సమస్య వచ్చినప్పుడా?)

⇒ మా కుటుంబంలో ప్రారంభించగల ఒక చిన్న ఆత్మీయ అలవాటు ఏమిటి?

⇒ **నా ప్రార్థన:** "ప్రభువా, నేను మాట్లాడే విధానంలో, స్పందించే విధానంలో, క్షమించే విధానంలో, ప్రార్థించే విధానంలో, జీవించే విధానంలో నా విశ్వాసం కనిపించేలా జీవించడానికి సహాయం చేయండి."

3. అందించండి – మీ తరువాతి తరానికి విశ్వాసాన్ని అందించండి

⇒ "నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి..." – ద్వితీయోపదేశకాండము 6:7

⇒ తరువాతి తరానికి కేవలం నియమాలు కాదు; దేవుని సత్యం, మన సాక్ష్యం, ప్రార్థన మరియు జీవించి చూపించే విశ్వాసం అవసరం.

⇒ నా జీవితంలో లేదా మా కుటుంబంలో దేవుడు చేసిన ఏ కార్యాన్ని తరువాతి తరంతో తప్పకుండా పంచుకోవాలి?

⇒ నేను వారికి కేవలం సలహాలు, నియమాలు మాత్రమే చెబుతున్నానా? లేక యేసు నాకు ఎందుకు ఎంతో విలువైనవాడో కూడా చెబుతున్నానా?

⇒ నేను ప్రార్థించగల, ప్రోత్సహించగల, ఆత్మీయంగా తోడ్పడగల నా తరువాతి తరము వారు ఎవరు?

⇒ దేవునితో నా నడక గురించి నా తరువాతి తరం ఏమి గుర్తుంచుకోవాలని నేను కోరుకుంటున్నాను?

⇒ **నా ప్రార్థన:** "ప్రభువా, మాటల కంటే ముఖ్యమైన క్రియలతో కూడిన విశ్వాసాన్ని నా పిల్లలకు అందించుటకు నాకు సహాయము చేయండి. నా జీవితాన్ని చూసి నా తరువాతి తరం నీ నమ్మకత్వాన్ని తెలుసుకునేలా చేయండి."

హృదయ పరిశీలన

⇒ నా కుటుంబం నన్ను చూసి ప్రార్థన నేర్చుకుంటే, వారు ఎలాంటి ప్రార్థనా జీవితాన్ని నేర్చుకుంటారు?

⇒ నన్ను చూసి క్షమించడం నేర్చుకుంటే, వారు ఏమి నేర్చుకుంటారు?

⇒ నా ప్రాధాన్యతలను చూసి జీవితంలో ఏది ముఖ్యమో నేర్చుకుంటే, వారు ఏ నిర్ణయానికి వస్తారు?

గుర్తుంచుకోవాల్సిన మూడు మాటలు

1. ప్రేమ – ముందుగా మీ హృదయం దేవునికి చెందాలి
2. క్రియలలో చూపించండి – మీ సాధారణ కుటుంబ జీవితంలో విశ్వాసాన్ని కనిపించేలా జీవించండి
3. అందించండి – మీ తరువాతి తరానికి విశ్వాసాన్ని అందించండి

గుర్తుంచుకోవాల్సిన ఒక్క ముఖ్యమైన మాట

తరువాతి తరానికి కేవలం మంచి జీవితాన్ని మాత్రమే కాదు – మంచి విశ్వాసాన్ని కూడా అందించండి.